# ఇదే మాధుర్యం!

డి. సువర్ణాదేవి

**జీవితం ఒక జూదం. గెలుస్తాము, ఓడిపోతాము అనే గారంటీ లేదు. అదృష్టం, దురదృష్టం ఎప్పుడో ఒక సారి, మన నిర్ణయాలమీద ఆధార పడినా, నూటికి తొంభై తొమ్మిది పాళ్లు దైవాధీనాలే. జీవితంలో భాగస్వామిని ఎన్నుకునేవరకు ఎవర్నీ ప్రేమించక, లేదా ప్రేమించినవారినే పెళ్ళాడినా, పెళ్ళాడిన వ్యక్తినే ప్రేమించినా ప్రతి వారి జీవితం పూలబాట అవుతుంది. కాకుంటే అది ముళ్లబాట.**

---

"నిద్ర పోతున్నావేమో అనుకున్నాను, రాధీ." దగ్గిరగా వచ్చి నా ముఖంలోకి వంగి చూస్తూ అన్నాడు అతడు.

టేబిల్‌మీద ఇండియన్ ఇంక్ బాటిల్, కలం, తెల్లకాగితాలు, పెన్సిల్, రబ్బరు, సగం గీసిన ఒక యువతి చిత్రం ఒక పక్కన, సగం వ్రాసిన కథ చిత్తుకాపీ, తెరిచి ఉంచిన పెన్ను మరో పక్కన, వీటన్నిటిమధ్య తలదూర్చిన నేను ఓరగా అతనికేసి చూసి నవ్వాను.

"డిస్టర్బ్ చేశానా, రాధీ?" అడిగా డతడు నా పక్క నున్న కుర్చీలో కూర్చుంటూ.

"లేదు, కృష్ణా..." అన్నాను నేను అతణ్ణే చూస్తూ.

"అప్పుడే పాలుగయింది. . ."

"కాఫీ. . . కావాలి కదూ! ఎంతసేపు."

ఒక్క ఉదుటున లేచిన నా కొంగు పట్టుకుని ఆపేశాడు.

ఏమిటన్నట్లు? చూశాను.

"నీ వీణ నేర్చుకోవటం ఎంతవరకు వచ్చింది? ఆవిడని మాన్పిస్తానన్నావు కదూ? బొమ్మలు గీస్తానని ఒక్కసారే అరడజను ఇండియన్ ఇంక్ బాటిల్స్, రెండు కలాలు, బోలెడన్ని తెల్ల కాగితాలు, కథలు వ్రాసుకునేందుకు నోట్‌బుక్స్. . ."

"అసలు ఏమిటి నువ్వు చెప్పబోయేది?" అతణ్ణి మధ్యలోనే ఆపివేస్తూ అడిగాను.

"కాదు, రాధీ. . . నిన్నేమీ అనను. . . ఈ గొడవల్లో పడి నన్ను మరిచిపోకు, రాధీ. . . నే నింకేమీ కోరను నిన్ను."

పసిపిల్లాడిలా అర్థిస్తున్న అతడి ముఖంలోకి చూడ గానే జాలి, నవ్వూ రెండూ కలిగాయి.

"ఎందుకు మరిచిపోతాను, కృష్ణా?" అలా అన్నప్పుడు తొలిరేయి గుర్తు వచ్చింది.

"రాధీ! ఒక అభ్యర్థన. . . కాదనవు కదూ!"

"మీ రడిగితే నేను ఇవ్వలేనిది. . . కాదనగలిగేది . . . తిరిగిరాని ఈ రోజున ఏముంటుంది చెప్పండి?" అతని బిగికౌగిలిలో తెలియని అనుభూతుల్ని పొందుతూ అన్నాను.

"ఏదీ. . . తొలిసారిగా నీ మధుర స్వరంతో 'కృష్ణా!' అని పిలవగలవా?"

"కృష్ణా!". . . నా కన్ను లరమోడ్పులయ్యాయి. నాటకంలో విరహిణి రాధనై రాధేశునికోసం యమున ఒడ్డున ప్రకృతిని ప్రశ్నిస్తూ. . . బృందావనిలోని లతలను, లతాంతాలను వేడుకొంటూ. . . జాడ చెప్పమని అర్థిస్తూ అణువణువునా ప్రాణప్రియుని కోసం గాలించి. . . విసిగి వేసారి "కృష్ణా!" అంటూ సొలిపోయినట్లు నటించిన నేను. . . ఈ నాడు. . . నిజజీవితంలోనే. . . నా కృష్ణ. . . హృదయంలో తృప్తి. . . సంతోషం . . . గర్వం అన్నీ వెల్లివిరిశాయి.

"ఇకముందు ఏకాంతంలో ఎప్పుడు ఇలాగే పిలవాలి... ఏదీ. . . ఒట్టు అను..." అతని కుడిచేతిలో నా కుడిచేతినుంచి ప్రమాణం చేశాను.

మధురస్మృతులతో ఈ నాడు మనసు భారమయింది. పెదవులు వణికాయి. అర్థంకాని బాధ. . . ఆనందం. . . చెప్పలేని సిగ్గు నన్ను నిలువునా ముంచెత్తుతూంది. **అతని వెచ్చని ఊపిరి నా చెంపలకు తగులుతూంది.**

అవి భరించలేక అతని చేతులనుండి విడిపించుకొని ఇవతలకు జరిగాను.

"జుహూబీచ్ కెళదామనుకున్నాం కదూ!" గుర్తు చేశాను.

"నాదేమీ అభ్యంతరం, ఆలస్యం లేదు. నువ్వే మరి, త్వరగా తయారవ్వు. . . ఆ గులాబిరంగు చీర కట్టుకో, రాధీ. . . నా కిష్టం కదూ... అన్నట్లు రాత్రికి వంట చెయ్యద్దులే. వచ్చేప్పుడు ఏదైనా హోటల్లో తించేద్దాం." నా ముంగురులు సర్దుతూ అన్నాడు.

బొంబాయికి వచ్చి ఆరునెలలు కావస్తున్నా సముద్రాన్ని చూడటం నా కిదే మొదటిసారి. సూర్య కిరణాల కాంతిలో అలలు దుముకుతూ, నురుగులు ఆభరణాల్లా అలంకరించుకొని చాలా అందంగా మెరిసి పోతున్నాడు సముద్రుడు. ఇంత సౌందర్యనిధి కాకపోతే ఎన్నో నదీకన్నెలు అతనికోసం తపించిపోతూ, ఎంతో దూరం ప్రయాణంచేసి అలిసి, చివరికి సర్వస్వాన్ని **అతని కర్పించి** అతనిలో లీనమై విశ్రాంతి ఎందుకని *పొందగలుగుతాయి*? ఎన్ని తుఫానులు రేగినా, **ఎంత బీభత్సం జరిగినా** మళ్లీ అంతలోనే అన్నీ సర్దుకుని *గంభీరంగా*, ప్రశాంతంగా ఏమీ జరగనట్లు, తనకేమీ పట్టనట్లుంటాడు. ప్రకృతి నుండి పాఠాలు నేర్చుకోవాలని ఉబలాటపడే నాకు, సముద్రతీరం ఊహల్లో పరిచయమే. కాని నిజంగా చూస్తుంటే నా ఊహ కందకుండా మిగిలిందే ఎక్కువని తెలిసి వచ్చింది. 'నీవు సృష్టించిన ప్రకృతిఅందాలు మనోహరాలే గాని వర్ణనాతీతాలు, ప్రభూ!' అని అనుకోకుండా ఉండలేకపోయాను. ఆ నీళ్లను చూస్తుంటే చిన్న పిల్లలా ఆడుకోవాలనిపించింది. పరిసరాలను, ప్రపంచాన్ని మరిచిపోయి మనసెందుకో ఊహాడోలికల్లో ఊగు తూంది. చెప్పులు ఒడ్డునే వదిలేసి, చీర పైకి పట్టుకుని నీళ్లల్లోకి దిగాను.

కొంతదూరం నడిచేక కృష్ణ "నా జోడు పాడవకుండా ఉండేటట్లయితే, బీచ్‌లో ఇంకెవరూ లేనట్లయితే...నిన్ను నీళ్లల్లో అమాంతం ముంచేసి, ప్చ్. . . లాభం లేదుగా చెప్పి. . . నీవు గీయనిదీ, నేను చూడనిదీ అయిన నీ చిత్రం అప్పుడే దానంత టదే నా మనసులో వెలిసింది . . . ఏమని వర్ణించ నా అందం, ఆకర్షణ. . ."

అంత ఆవేశం, కవిత్వం కృష్ణలో చూడటం నాకు మొదటి అనుభవమే అయింది. ఇంకా ముందుకు అలాగే నడుస్తున్నాను. ఒడ్డున అతడు.

"త్వరగా రా, రాధీ! చీర తడుస్తూంది. . . అరే. . . ఇంకా ముందుకు వెళ్లకు." దాదాపుగా అరుస్తున్నంత బిగ్గరగా అన్నాడు.

"నాకేం భయం లేదులే." కొంటెగా అతనికేసి చూస్తూ అన్నాను.

కెరటాలు ఒకోసారి బలంగా పాదాలకు తాకి. . . ఇంకా పైకి పాకి మళ్లీ మన్నగా జారిపోతూంటే. . . 'సముద్రుడు కవ్విస్తున్నాడా?' అనిపించింది.

ఒక క్షణంలో నాముందు పెద్ద కెరటం. . . అందులో ఒక సుపరిచిత రూపం... "రా. . .రా... నువ్వూ నాకు తోడురావూ?" చేతులు చాచి ఆహ్వానిస్తున్న ట్లనిపించింది.

కేక వేయబోయి ఆపుకొని ఒడ్డుకు దూకిన నన్ను దగ్గిరగా లాక్కున్నాడు కృష్ణ.

"ఏమిటా పనులు పసిపాపలా?. . . నీకేమన్నా అయితే. . ." మాటలు పూర్తి చెయ్యలేక తడబడే అతని ముఖంలోకి చూడటంతప్ప నే నేమీ చెయ్యలేకపోయాను. అంతలోనే ఏదో గుర్తు వచ్చింది. గుండెల్ని పిండివేస్తూంది . . . అనంతక్షోభ. . . అవ్యక్తమైన వేదన. . . భరించే శక్తి నాకు లేదు. మెత్తని ఇసుకలో నడుస్తున్నా, చల్లగాలి తనువును పరామర్శ చేస్తున్నా, మదిలో మంటలు. . . ఒకవైపు సూర్యాస్తమయం. . . మరోవైపు చంద్రోదయం. ఆంగ్లకవు లెంతో గొప్పగా వర్ణించే 'ట్వైలైట్' నాకు ఆహ్లాదాన్నివ్వలేక పోయింది. . . చెప్పాలి. . . అతనికి చెప్పాలి. . .

"పద. . . కృష్ణా. అక్కడ మెట్లపక్కన కూర్చుందాం. నీకో కథలాంటి నిజం చెబుతాను" అన్నాను చివరకు.

అతడు "ఇక్కడకూడా కథలేనా?" అని విసుక్కో లేదు.

వెలరోజాల క్రితం నా పెట్టె సర్దుకుంటూ అతిపదిలంగా దాచుకున్న ఉత్తరాలకట్ట బయటకి తీశాను. వాటన్నిటి మధ్య ఉన్న గులాబిరంగు కవరు అతణ్ణి ఆకర్షించింది. తీసి అందులోని ఉత్తరం చదివాడు.

"రాధీ డార్లింగ్,

ఎలా ఉన్నావు? కులాసాయేకదూ! నన్ను వదిలిన తరవాత ఇన్ని రోజులు గడిచిపోతుంటే నీ కేమీ అనిపించటంలేదూ? నాకు మట్టుకు ఇంటికి వచ్చానవే గాని, నీ చిలిపికళ్ళు అనుక్షణం నా ముందు ప్రత్యక్ష మవుతున్నాయి. నీ అల్లరి మాటలు, నీ తీయని



ఆంధ్ర పాఠక లోకాన్ని
ఉర్రూతలూగించిన
యద్దనపూడి సులోచనారాణి
రచనలు
నవల... 6.00
6.00
6.00

జాహ్నవి కథలు 5.00
జ్యోతి కథలు 5.00
నేను చదువుతున్న కథలు 5.00
సంయుక్త కథలు 2.50
మనియార్డరు పంపినవారికి పోస్టేజీ ఉచితం!
నవభారత్ బుక్ హౌస్
విజయవాడ-2


శ్రీ
ఆంగ్లేయబోధిని

పిల్లలకు, పెద్దలకు ఉపయోగకరము. అక్షరాభ్యాసము రానివారు కూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాలబాలికలకు చాలా సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ పలుకురీతి తెలుగులో వ్రాయబడియున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట, సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలుగలపుస్తకం వెల: రు. 6-00. పోస్టేజి అదనం.

బాలసరస్వతీ బుక్ డిపో,
పి. బి. నం. 3, కర్నూలు (A.P.)

SWASTIK

పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబిల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నం. 1 రు. 3–25. నం. 2 రు. 3—90. నం. 3 రు. 4—95. స్పెషల్ రు. 6—95. అత్యుత్తమమైనది రు. 9—95 లు. ఉత్తమ తరగతికి మిక్కిలి పెద్ద సైజుది రు. 12-95. పోస్టేజి రు. 2-50.

AMERICAN STORES (P-A. 14)
265|12|1|C.,
Gopal Lal Thakur Road, Calcutta-36

పాటలు నా హృదిలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఎందుకో, రాధీ, నాకు తెలీకుండానే నేను నీ కెంతో చేరువయ్యాను. తలుచుకుంటే నాకే ఆశ్చర్యం అనిపిస్తుంది. ఏ సినిమాకు వెళ్ళినా, ఏ నవల చదివినా, ఏ గార్డెన్‌లో కూర్చున్నా నీవే గుర్తు వస్తున్నావు. ప్రతి ఘడియా నీవు లేని లోటు తెలిసివచ్చి బాధ అనిపిస్తూంది. ఎంత పోగొట్టుకున్నానో నీ కెలా వ్రాయను? నీవు నా దగ్గరలేని కొరత ఎలా తీరుతుందో? ఎందుకిచ్చారో ఈ సెలవులు? వీలైనంత త్వరలో నిన్ను కలుసుకొని ఎన్నో కబుర్లు చెప్పాలని మనసు వేగిరపడుతూంది. ఎప్పుడంటావ్ ఆ శుభదినం? ఇంకా పది రోజులు కదూ! త్వరగా జవాబు వ్రాయి.

—నీ ప్రియ."

"ఎవరు, రాధీ, ఈ ప్రియ?" అతను అడిగేతీరులో అనుమానం, అధికారం ఏమీ లేవు.

"చెబుతాలే ఎప్పుడో. . . ఇప్పుడు కాదు" అన్నాను.

అతడు పట్టుపట్టలేదు చెప్పాలని. ఆసక్తి చూపలేదు.

మరెవరైనా అయితే ఎంత అపార్థం చేసుకునేవారో? ఎన్నెన్ని గుచ్చి గుచ్చి అడిగి వేధించేవారో?

మరోసారి నా ఆటోగ్రాఫ్ పుస్తకంలో ఉన్నది తీసి చదువుకున్నాను.

"జాయ్ ఈజ్ ఏన్ అకేషనల్ ఎపిసోడ్ ఇన్ ది హ్యూమన్ డ్రామా ఆఫ్ పెయిన్.

—నీ ప్రియ."

ఆ కాగితాన్ని మళ్లీ మళ్లీ అతడు చూడటం గమనించాను. ఎంతయినా అది వ్రాసింది లిటరేచర్ స్టూడెంటు మరి.

"ప్రియ గుర్తుందా, కృష్ణా!" అన్నాను ప్రస్తుతానికి వస్తూ.

అతడు ఉలిక్కిపడ్డాడు. అంతవరకు నిశ్శబ్దంగా కూర్చుని ఏరిన ఆలిచిప్పలు, శంఖాలు అతని గుప్పిట్లోనుండి జారిపడి చెల్లాచెదరయ్యాయి.

"అప్పుడొకసారి నాదో ఉత్తరం చదివావు గుర్తుందా? 'ఎవరా ప్రియ?' అని అడిగితే ఎప్పుడో చెబుతానని అన్నానుకదూ!"

"ఔను. జ్ఞాపకం వచ్చింది. . . ఇప్పు డెందు కా విషయం?" నా భుజాల చుట్టూ ఎడమచేతో చుట్టివేస్తూ అడిగాడు.

"ఇప్పుడు చెప్పబోయే కథలాంటి విషయం అదే."

"ఊఁ. . . కానివ్వు" అన్నాడు కృష్ణ.

అవి నేను బి. ఎ. ఫస్ట్‌ఇయర్‌లో కొత్తగా చేరిన రోజులు. హాస్టల్లో ఉండటంకూడా మొదటిసారి. అందులో అది కో—ఎడ్యుకేషన్ కాలేజీ. ఏదో భయం, దిగులు. నా గదిలో నే నొక్కదాన్నే. పగలంతా కాలేజీలో భయం. రాత్రిళ్లు ఒంటరిగా రూంలో. . . ఎలాగో వారం రోజులు గడిచాయి. ఒక సాయంత్రం కాలేజీ నుండి వచ్చేసరికి సన్నగా, తెల్లగా, అందంగా ఉన్న ఓ అమ్మాయి నా దగ్గరగా వచ్చి "వార్డెన్ నన్ను రూమ్ నెంబర్ నైన్ లోకి వెళ్లమన్నారు. మీరే కదూ ఆ రూంలో ఉండేది?" అని అడిగింది. ఔనని తల ఊపి తాళం తీసి తలుపులు తెరిచాను. మెసెంజర్ బాయ్ వచ్చి ఆమె సామానంతా గదిలో పెట్టి వెళ్లిపోయాడు. ఏం మాట్లాడకుండా అన్నీ అరగంటలో నీటుగా సర్దుకుం దా అమ్మాయి.

"మీ పేరేమిటి? ఏం చదువుతున్నారు?" అని అడిగింది, నా టేబిల్ దగ్గరగా తన కుర్చీ లాక్కుని కూర్చుంటూ. వివరాలన్నీ చెప్పిన నేను తనని గురించి కూడా అన్నీ అడిగి తెలుసుకున్నాను. ఆమె పేరు ప్రియంవద. ఎంతో పాతపేరైనా నాకు చాలా నచ్చింది. వాళ్ల స్వస్థలం గుంటూరు. ఇంగ్లీషు లిటరేచర్‌లో ఎమ్. ఎ. చదవటానికి యూనివర్శిటీలో చేరింది. తరవాత ఇద్దరం కలిసి డైనింగ్‌హాల్లోకి వెళ్లాము. అప్పు డామె చేతివేలికున్న ఉంగరం చూడగానే ఏదో గుర్తు వచ్చింది. ముఖంలోకి చూశాను. నా అనుమాన నివృత్తి కన్నట్లు "ఔనండీ, అది ఎంగేజిమెంట్ రింగు. వారు అనంతపూర్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. పేరు జాన్సన్. వారి ఫోటోకూడా ఉంది. తరవాత చూపిస్తాలెండి" అన్నది.

ఆమె కాబోయే వరుడు అన్నివిధాలా ఆమెకు తగినట్లు ఉన్నాడనిపించింది. హాఫియర్లీపరీక్షలు వ్రాసి సెలవుల్లో ఇంటికెళ్లేముందు విడిపోవాలంటే ఎంతో బాధ అనిపించింది. వయస్సులో, చదువులో మా ఇద్దరికీ తేడా ఉన్నా అది మా స్నేహానికి అడ్డురాలేదు. బి. ఎ. లో తన గ్రూపు. . . నా గ్రూపు ఒకటే కావటం మూలాన నాకు తెలియనివి ఎన్నో చెప్పేది. వ్యాసాలు రాసి ఇచ్చేది. అంతేకాదు, ఎక్కడికి వెళ్లినా ఇద్దరం కలిసే వెళ్లేవాళ్లం. లైబ్రరీకి, గార్డెన్‌కి, షికారుకి, షాపింగ్‌కి—ఒకటేమిటి, అప్పుడప్పుడు తనతో కలిసి చర్చికికూడా వెళ్లేదాన్ని. మా ఈ స్నేహాన్ని చూసి ఎందరో ఆశ్చర్యపడినా, ఈర్ష్యపడని వాళ్ళు మాత్రం లేరు. ఎన్నో ప్రయోగాలు చేశారు మమ్మల్ని విడదీసేందుకు. కాని "ఫ్రెండ్‌షిప్ ఈజ్ ఎ గోల్డెన్ టై విచ్ బైండ్స్ బోత్ టుగెదర్" అన్న సామెతలా మేమిద్దరం ఏనాడూ... ఏ విషయంలోనూ పోట్లాడుకోలేదు.

ప్రియకు ఆరోజు మధ్యాహ్నం క్లాసు లేదు. నాకు కూడా చివరి గంట ఖాళీ. మళ్లీ సరిగ్గా వారంరోజులలో ప్రియ పుట్టినరోజుకోసం చీర అవీ కొనటానికని షాపింగ్‌కి వెళదామనుకున్నాము. కాని నేను వచ్చేసరికి మంచంమీద బోర్లా పడుకుంది ప్రియ. నన్ను చూడగానే దిండులో ముఖం దాచుకుంది.

"ప్రియా, షాపింగ్‌కి వెడదామనుకోలేదూ? మరిచిపోయావా!" అంటూ ఆమె ముఖం పైకెత్తాను. ఏడ్చినట్లు కళ్లు ఉబ్బి బాగా ఎర్రబారాయి. ఎందుకో నా కర్థం కాలేదు. ఏం మాట్లాడక అలాగే కాసేపు కూర్చున్నాను. "డాబామీదికి వెడదాం పద, రాధీ!" అన్నది లేచి. ఆమె ననుసరించక తప్పలేదు.

"మోహన్ వస్తానని వ్రాశాడు, రాధీ!" అన్నది. ఎలా మొదలుపెట్టాలో ఆమెకే తెలియటం లేదనిపించింది, మాట్లాడే ధోరణి చూస్తే. 'ఎవరు?' అన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాను. మోహన్... ప్రియంవదకు రెండేళ్ల సీనియరు. అందంగా ఉంటాడు. ఆస్తిపరుడు. స్టూడెంట్‌గా ఉన్నప్పుడు కవిత్వం వ్రాసేవాడు, విరహగీతాలు పాడేవాడు, కార్టూన్లు గీసేవాడు, కప్పులు గెలుచుకునేవాడు... ఫస్ట్‌మార్కులు తెచ్చుకునేవాడు. చివరికి ప్రేమ కెందుకు అన్యాయం చెయ్యట మన్నట్లు ప్రియంవదని

ప్రేమించాడు. ఆ విషయం ప్రియంవదకు తెలుసు. అంతేకాదు, ప్రియంవద నాన్నగారు, మోహన్‌నాన్నగారు బాగా స్నేహితులే! ఆడవాళ్లకుకూడా స్నేహం ఉంది. తరుచుగా మోహన్ ప్రియంవద ఇంటికి వచ్చేవాడు. నాలుగైదు సార్లు లేఖలుకూడా అందించాడు. కాని ప్రియంవద ప్రతిసారీ అతణ్ణి తిరస్కరించేది. అనంగీకారాన్ని తెలిపేది. కారణం తలిదండ్రులకు ఒక్కగానొక్క సంతానమైన తను మతాంతర వివాహం చేసుకుని, వారి నా వయస్సులో బాధపెట్టటం ఆమె కిష్టంలేదు. అదీకాక మోహన్‌కికూడా కులం విషయంలో చాలా పట్టింపు ఉంది. నవ్వులాటకే ఎన్నోసార్లు తన ముఖాన బొట్టు దిద్దబోయేవాడు. ఒకవేళ పెళ్లి అంటూ జరిగినా కట్టు బొట్టు మార్చి తనను హిందూస్త్రీ కమ్మంటాడుగాని తను మారడు. ప్రియ అది సహించలేదు. ఎంతో సన్నిహితంగా ఉన్నా తనకు వివాహం స్థిరపడినట్లు అతనికి తెలియదు అని చెప్పింది ప్రియ. “ఏం తెలిస్తే?” అని అడిగాను. “అతడు చాలా మన్నితమయినవాడు, రాధీ! ఒకసారి అతడు వ్రాసిన కవరు చదవకుండా అతని ముందు చించిపారవేస్తేనే అతనెంతో బాధ పడ్డాడు” అన్నది ప్రియ.

“నువ్వు జాన్సన్‌ని చేసుకుని సుఖపడగలనని నమ్మకం నీ కుందా?” అని అడిగాను.

“నమ్మకం ఉండనిది ఎవరికి, రాధీ? నీ వింకా చిన్నదానివి. రాధీ... జీవితం జూదం. గెలుస్తాము, ఓడిపోతామనే గ్యారంటీ ఏదీలేదు. అదృష్టం, దురదృష్టం ఎప్పుడో ఒకసారి మన నిర్ణయాలమీద ఆధారపడినా మాటికి తొంభైతొమ్మిది పాళ్లు దైవాధీనం... నీ భాగస్వామిని ఎన్నుకునేంత వరకు ఎవర్నీ ప్రేమించకు. ప్రేమించినవారినే పెళ్లాడు. లేదా పెళ్లాడిన వారినే ప్రేమించు. . .” ప్రియ వేదాంతిలా మాట్లాడుతూంటే నాకు నవ్వు వచ్చింది.

“మోహన్ నన్ను చూడాలని వస్తాడట.” అయోమయంగా అంటున్నప్పుడు సూర్యుని నులి కిరణాలు పడి ఆమె కళ్లల్లోని నీళ్లు తళుక్కున మెరిశాయి.

“పోనీ, నా కిష్టం లేదని చెప్పెయ్యి, ప్రియా” అన్నాను నా కేమీ తోచక.

“అబ్బ. . . అత నెంత బాధపడతాడో నేను చూడలేను, రాధీ... అతను నన్ను కలుసుకోవటం నా కిష్టంలేదు... నన్ను చూస్తే పెళ్లిఏర్పాటు విషయం తెలుస్తుంది. అది తెలిసిన అతడు ఏ అఘాయిత్యానికైనా తలపడవచ్చు... లేదు, రాధీ... నే నది సహించలేను. జీవితంలో ఎప్పుడైనా అతన్ని గూర్చి ఎలాంటి చెడువార్త విన్నా, నే నేమైపోతానో నాకే తెలీదు...” ప్రియ ఆవేశంగా చెబుతూంటే. . . ఆమెకూడా అతణ్ణి ప్రేమించిందేమో అనిపించింది. ఆమె మనసు ఏమిటో. . . ఆ మనసులోని మమత ఏమిటో నా కపలే అర్థం కాలేదు. ఇరవైఏళ్ల ప్రియ ఆత్మబలి చేసుకుంటుందేమో అనుకున్నాను.

మోహన్ వచ్చినట్లు తాను దిగిన హోటల్‌నుండి ఫోన్ చేశాడు. నేనే ఫోన్ అందుకున్నాను. ప్రియ చెప్పమన్నట్లు “నిన్నే వాళ్లవాళ్లకి ఎవరికో బాగుండ లేదని టెలిగ్రాం ఇస్తే రాత్రి ట్రెయిన్‌కి వెళ్లి పోయిందని చెప్పాను.” అతడు మళ్లీ ఫోన్ చేయలేదు. లెటర్స్ వ్రాయలేదు. ఫైనల్ పరీక్ష లయిపోయాయి.

సెలవుల చివర్లో అంతకు క్రితం వ్రాసిన లెటర్‌కు పది రోజులైనా జవాబు వ్రాయనందుకు నిందిస్తూ, పాసైనందుకు కంగ్రాచ్యులేషన్స్ తెలుపుతూ ప్రియకు ఉత్తరం వ్రాశాను. సమాధానం త్వరగానే వచ్చింది. ప్రియ నాన్నగారు పోయారు. . . నేను వ్రాసుకుంది ఆమె రాంగ్‌నెంబర్. . . ప్రియ ఫెయిలయింది. ఎంతో తెలివైన ప్రియ, కష్టపడి చదివిన ప్రియ ఎందుకు ఫెయిలయిందో నాకేం అంతుపట్టలేదు. మళ్లీ రానని వ్రాసింది. నాకు భలే ఏడుపు వచ్చేసి ఏడ్చానుకూడా. . . “అతి చెలిమి ప్రాణసంకటం” అని మాఇంట్లో అందరు కేకలు వేశారు. మిగిలిన సెలవులలో ఏవో ఆలోచిస్తూనే గడిపాను. ఏమిటో, ఎందుకో నాకే తెలీదు. ప్రియ అప్పుడప్పుడు లెటర్స్ వ్రాసేది. కేవలం క్షేమసమాచారములుతప్ప మరే విశేషాలుండేవి కాదు. రెండోపేడు ఫస్ట్‌టర్మ్ సెలవులకు ఇంటికి వచ్చిన నాకు ప్రియ వెడ్డింగ్‌కార్డు అందింది. వరుడు జాన్సన్ అని తెలిసి మనసెందుకో తేలికయినా మోహన్ గుర్తుకువచ్చి బాధపడ్డాను. నేను కట్టుకున్నలాంటి గులాబిరంగు చీర బహుమతిగా పంపాను.

మళ్లీ పరీక్ష అయ్యేంతవరకూ ప్రియ ఉత్తరాలు వ్రాయనే లేదు. కొత్త కాపురపుమోజులో అడ్రస్సైనా తెలపటం మరిచిపోయిందనుకున్నాను. వాళ్లమ్మగారికి వ్రాస్తూ, ప్రియ ఎక్కడున్నదీ తెలపమన్నాను. ఆవిడ వ్రాశారు. ప్రియ మెడ్రాసులో ఉంటూంది. ప్రియ వ్రాసిన జవాబు నన్నెంతో చలింపచేసింది. మోహన్ ఇంట్లోంచి ఎటో వెళ్లిపోయేడు... ఇంకా చిన్న దుర్వార్త తను వ్రాయలేనని. . . ఏ క్షణాన తనేమై పోతుందో తెలీదని వ్రాసింది. ఎందుకో ప్రియను చూడాలనిపించింది. వస్తున్నట్లు వ్రాసి ఆమె ఇష్టం తెలపమని కోరాను. ప్రియనుంచి జవాబు రాలేదు. నాలో ఆందోళన అధికమై వాళ్లమ్మగారికి ఉత్తరం వ్రాశాను. ప్రియ మతి చలిస్తే మెడ్రాసులోనే మెంటల్‌హాస్పిటల్లో చేర్చారట ... ఒకరాత్రి హాస్పిటల్‌నుండి పారిపోయి సముద్రంలో దూకేసింది. ప్రాణప్రదంగా ప్రేమించిన స్నేహితురాలు. . . ఒక ప్రియసోదరి. . . ఇరవైరెండేళ్లకే నిండు ప్రాణాలను బలిచేసుకుంది. నా చెక్కిళ్లమీదుగా కారే కన్నీటిస్రవంతిని చూసి ఆశ్చర్యపోయాడు కృష్ణ. అతనిలోకూడా ఎంతో మార్పు.

“పద, వెళదాం” అన్నాను లేచి నిల్చుంటూ.

కృష్ణ మౌనంగా అడుగులు వేస్తున్నాడు. నేను చెప్పిన విషయం అతణ్ణి కలవరపరిచిందేమో? అతడు కూడా ఎప్పుడైనా?. . . ఎవరినైనా?. . .

“నువ్వు ఎప్పుడైనా. . . ఎవరినైనా ప్రేమించావా, కృష్ణ?” అనాలోచితంగా అడిగేశాను.

రెండు నిమిషా లాగి “ప్రియ నిన్నట్లు... నీవు ఊహించినట్లు మోహన్ చనిపోలేదు, రాధీ” అన్నాడు కృష్ణ నిర్వికారంగా.

“అరే. . . మోహన్ నీకు తెలుసా? ఇంతదాకా చెప్పలేదేం? మధ్యలో అడ్డుకోవటం ఇష్టంలేక చెప్పలేదా? ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు?” ఆదుర్దాగా అడిగేశాను.

అప్పటికప్పుడు అడుగంటి జాలి, సానుభూతి, అభిమానం నాలో చోటుచేసుకున్నాయి నాకు తెలీకుండానే.

“నా పూర్తిపేరు కృష్ణమోహన్, రాధీ!”

నామీద పిడుగులు పడలేదు. సముద్రము నన్ను తనలోకి లాక్కోలేదు. . . నా గుండె ఆగిపోలేదు. . . నాలోని చైతన్యస్రవంతి ఆశ్చర్యంతో ఆవాక్కయింది. నా కళ్లల్లో. . . నా నరనరంలో... 'నీవు చెప్పబోయేది నాకు తెలుసు. . . ఆ మోహన్ నీవేనని' అన్నట్లు. . . నాలో పూర్తిగా నిర్జీవత... నిస్సహాయత ఆవరించాయి. అడుగులు భారంగా వేస్తున్నాను. నా పరిస్థితి గమనించినట్లే లేదు కృష్ణ.

“ప్రియ పెళ్లయి వెళ్లిపోయాక ఎన్నో [illegible]



# గాంధీజీ సూక్తులు

## పరమ ధర్మం

అహింస వినా సత్యసాధన అసంభవం.

అందువల్లనే అహింస పరమధర్మమైంది.

(శ్రీ గాంధీజీ శతజయంతి సంవత్సరం)

# విజ్ఞానవేదిక

## అల్ఫాల్ఫా గడ్డినుంచి ప్రోటీన్లు

అల్ఫాల్ఫా గడ్డినుంచి తీసిన సారంలో ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయనీ, ఇండియాలో పౌష్టికాహారలోపంవల్ల బాధపడే రోగులకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుందనీ భారతీయ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్. సింగ్ చేసిన పరిశోధనను అమెరికన్ శాస్త్రజ్ఞుడు మార్క్ ఎ. శ్టామన్ బలపరిచారు. మనుషులకు, పాడిపశువులకు, ఇతర పశువులకు అల్ఫాల్ఫా ఆకులతో చక్కని ప్రోటీను ఆహారం తయారు చేయవచ్చు.

డాక్టర్ సింగ్ మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనాసంస్థలో అల్ఫాల్ఫా గడ్డిని గురించి పరిశోధించారు.

ఒక ఎకరంలో పండించిన అల్ఫాల్ఫా గడ్డి నుంచి 1,080 కిలోగ్రాముల ముడిప్రోటీన్‌ని ఉత్పత్తి చేయవచ్చునని డాక్టర్ శ్టామన్ చెప్పారు. కాగా ఒక ఎకరంలో పండిన మొక్కజొన్న నుంచి 351 కిలోగ్రాములు, ఒక ఎకరం సోయాబీన్ పంటనుండి 315 కిలోగ్రాములు, ఒక ఎకరం గోధుమపంట నుంచి 146 కిలోగ్రాముల ప్రోటీను మాత్రమే లభిస్తాయి.

మనిషి పెరుగుదలకు దోహదమిచ్చే ఎనిమిది ఎమినోయాసిడ్లు అల్ఫాల్ఫాలో సోయాబీన్లకంటె 50 శాతం, మొక్కజొన్నలో కంటె మూడు రెట్లు, గోధుమలోకంటె ఆరు రెట్లు అధికంగా ఉన్నాయి. మానవులలో మాంసకృత్తులు నిర్మించేది ఎమినోయాసిడ్లే. అత్యుత్తమమైన గొడ్డుమాంసంలో, లేక పాలలో ఎంత ప్రమాణంలో ఎమినోయాసిడ్లు ఉంటాయో అల్ఫాల్ఫాలోకూడా అంతే ప్రమాణంలో ఉన్నాయి.

డాక్టర్ సింగ్ 1967లో పిల్లలచేత అల్ఫాల్ఫా ప్రోటీను ఆహారం తినిపించారు. పౌష్టికాహారం లోపించిన పిల్లలకు మీగడ తీసివేసిన పాలకంటె అల్ఫాల్ఫా ప్రోటీను ఆహారం శ్రేష్ఠమైనదని తేలింది.

ఈ అల్ఫాల్ఫా ప్రోటీన్లను అన్ని రకాల భారతీయ వంటకాలలో కలపవచ్చుననీ, పిల్లలు చాలా ఇష్టంగా ఇవి కలిపిన పదార్థాలు తింటున్నారనీ డాక్టర్ సింగ్ తెలిపారు.

అల్ఫాల్ఫాను మనుషుల ఆహారంగా ఉపయోగించబోయేముందు, ఆహారశుద్ధి, పాకింగు యంత్రాలను ఇందుకు తగినట్లుగా డిజైను చేసి నిర్మించవలసి ఉన్నది. అమ్మకం, పంపిణీ విషయాలలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించవలసి ఉన్నది.

అల్ఫాల్ఫాపిండిని ఉపయోగించేవిధంగా ప్రజలకు నచ్చచెప్పటానికి ప్రజలలోకి వెళ్ళి దీని ప్రయోజనాలు వారికి అర్థం అయ్యేట్లు చేయవలసి ఉన్నది.

అల్ఫాల్ఫాపిండిని పెద్దపెద్ద అంగళ్లలో ఇతర ఆహారపదార్థాలతోపాటు ప్రముఖంగా కనపడేట్లు పెట్టాలి.

ఇందువల్ల దేశానికి, రైతులకుకూడా ఎన్నో అదనపు లాభాలు కలుగుతాయి. అల్ఫాల్ఫాగడ్డి పెంచటం ఇతర పంటలవలె పెద్ద కష్టమైన పనికాదు. ఈ గడ్డి పెంచిన పొలాలకు వేరే ఎరువులు అవసరంలేకుండా సారవంతం కాగలవు. సారంలేని పొలాలలో, కొండ అంచుల్లో ఇది పెరుగుతుంది. నేలకోత, నీటివాలిన్యం ఇది నివారిస్తుంది.

## శరీరానికి, రోగానికి సంబంధం

ఇంజనీర్లు భూమిసంబంధమైన సమస్యల పరిశీలన నిమిత్తం నేల ఆకార పరిమాణాది వివరాలను నూలువాసి తేడా లేకుండా కొలతలు తీస్తుంటారు. అలానే వైద్యశాస్త్రజ్ఞులు ఈ నాడు రోగనిర్ణయంలో తోడ్పడటానికి రోగుల శారీరక ఆకార, పరిమాణాది వివరాలను ఉపయోగిస్తున్నారు. ఇటీవల స్టీరియో ఫొటోగ్రమెట్రి అనే పద్ధతిని అనుసరించారు. ఇది మామూలుగా భూఖండాలను కొలిచేటందుకు ఉపయోగించే సాధనం. రోగుల శారీరక నిమ్నోన్నతాలను వారు ఈ సాధనంతో కొలిచారు.

డాక్టర్ హెరాన్ పరిశీలనలు జరపటానికి తోడ్పడే ఒక ఫొటోపద్ధతిని డాక్టర్ హెచ్. ఎం. కరారా అనే ఇంజనీర్ రూపొందించారు. దీనితో బాలల శారీరక ఆకారాది వివరాలను ఫొటో తీయవచ్చు. మామూలు పరీక్షపద్ధతులకంటె ఈ పద్ధతి శీఘ్రతరమైనది. మామూలు పాతపద్ధతిలో కొలతలు తీసుకోవటానికి చిన్న పిల్లలను కదలకుండా నిలుచోబెట్టడం చాలా కష్టం. కాగా, మానసికంగా స్థిమితత్వంలేని బాలల విషయంలో అయితే ఇది దాదాపు అసాధ్యమే.

మొదట రోగులకు 3—డి ఫొటోలు తీస్తారు. రోగిని ప్లైవుడ్‌చట్రంలో ఉంచుతారు. అతనిమీద వెలుగు ప్రసరింపజేసి వెనుక, ముందు నుంచి ఫొటోలు తీస్తారు. ఇందుకు ఒక స్లైడ్ ప్రొజెక్టరు, రెండు ద్విపుటకెమేరాలు ఉపయోగిస్తారు. ఈ విధంగా తీసిన స్టీరియోఫొటోలను బట్టి రోగి శరీరపు నిమ్నోన్నతాలను బొమ్మ రూపంలో చూపుతుంది.

శరీరపు కొలతలు తీయటానికి ఉన్న సాధనాలన్నిటిలోకీ ఈ స్టీరియో ఫొటోగ్రమెట్రి చాల ఉపయోగకరంగా కనపడుతున్నది. ఇది చాల సమర్థంగా, ఖచ్చితంగా, పలు విధాలుగా పనిచేస్తుంది. దీనితో పనిచేయటం తేలిక. కొంత కాలానికి ఇది ఎక్స్—రేవలె సర్వసాధారణంగా ఉపయోగపడవచ్చు. ★

---

తిరిగాను. మళ్లీ మా ఊరుమాత్రం వెళ్లలేదు. ప్రియ చనిపోయినట్లు నీవు చెప్పిందాకా నాకు తెలియదు. నీలో కొన్ని ప్రియ పోలికలు కనిపించాయి. కులం, చదువు అన్నీ మన పెళ్లికి అనుకూలించాయి. ప్రియ ఎప్పుడైనా 'మోహన్' అని పిలిచేది. కాని ఆ మోహన్ చనిపోయాడు. కృష్ణ మిగిలి ఉన్నాడు. అందుకే అలాగే పిలవాలని తాళిరేయి నీ చేత వాగ్దానం చేయించుకున్నాను. ప్రియ తాలూకు మోహన్ ఆనాడే చచ్చిపోయాడు, రాధీ. . . నీ కృష్ణని నేను. . . నా తప్పేమీ లేదు. . . రాధీ. . . లేదు. . . నేను మోహన్‌ని కాదు. . . నీ కృష్ణని. . ." నిర్ధో చెపుతున్నాడు కృష్ణ. నా కేమీ వినిపించటం లేదు. "జీవితం జూదం, రాధీ. ప్రేమించినవారినే పెళ్లాడు. పెళ్లాడేంతవరకు ఎవర్నీ ప్రేమించక పోతె పెళ్ళాడినవారినే ప్రేమించు. . ." ఆ నాటి ప్రియ మాటలు చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

నీ మూలమంచో ప్రియ ఆత్మ "ఇది నీ అదృష్టం, రాధీ!" అంటున్నట్లు భ్రాంతి.

"రాధీ, రాధీ!..." భావరహితమైన కృష్ణ పిలుపు.

నీళ్లు నిండిన కళ్లతో పక్కకు చూశాను. "నా హృదయంలో ఎన్నో గాథ లున్నాయి. నా కెరటాల మళ్లకు ఎన్నో వెతలు తెలుసు. . . ఎన్నో తెలుసు, రాధీ. . . ఎన్నో తెలుసు. అన్నీ నాలో ఇముడ్చుకొని నిశ్చలంగా... గంభీరంగా లేనూ? 'సంసారం. . . సాగరం' అని పెద్దలు ఊరికే అనలేదు. ఈ ఒక్క నిజాన్ని. . . తీయని కథలా. . . తీరని వెతలా...నీలో దాచుకో దాచుకో, రాధీ..." అమరసందేశా న్నిస్తున్నాడు సముద్రుడు.

"రాధీ. . . కృష కన్యాయం చేయకు రాధీ. . . నన్ను చేరుకోవాలనే ఆలోచనలకు స్వస్తి చెప్పు. . . కృష్ణ నీ వాడే. . . నీ వాడే, రాధీ. . ." ప్రియ ఆత్మ ఘోషిస్తున్నట్లు భ్రమ. నీటిలో మెరుస్తున్న తన ప్రతిబింబాన్ని చూసుకొని మురిసిపోవలసిన చంద్రుడు కృష్ణతోబాటు, నేను చెప్పిన కథవంటి నిజాన్ని విని "నీవు మొదలుపెట్టిన నిజానికి ఇదా అతని కథలాంటి ముగింపు? ఇదా ముగింపు?. . . ఇదా?. . . ముగింపు?" అని భ్రుకుటి ముడివేసి నిలదీసి అడుగుతున్నట్లనిపించింది.

కృష్ణ అందుకుని తన ముఖాన్ని దాచుకున్న నా రెండు అరచేతుల్లో వెచ్చని... అతి వెచ్చని కన్నీరు... నే నూహించనిది... నాకు తెలీకుండా దాగినది. . . ఇదే ముగింపు! ★